# మాడు పగిలింది

'జ్యేష్ఠ'

చెంద్రరావు, హైమవతీ సుందర నాంచారమ్మ ఒకరికొకరు మనసు ఇచ్చి పుచ్చుకునే నాటికి అతను ఇంటర్ ఫస్టియరు, ఆమె నైన్త్ క్లాసు సెకండియరు చదువుతున్నారు. మా జూ.కా.— హైస్కూల్ వాళ్ళ ప్రేమని మన సారా అభినందించింది. కాని 'మధ్య యుగాలలోనే ఇప్పటికీ ఉన్నాం'అని భావించే పెద్దలు మాత్రం ప్రేమ బెత్తాలు చవగ్గా వస్తాయని డజన్లచొప్పున కొనేసి ఆ బాల ప్రేమికుల వీపులు పగులగొట్టసాగారు.

హై॥సుం॥ నాంచారమ్మ తల్లి ఎందుకైనా మంచిదని హై॥సుం॥ నాంకి దెయ్యం పట్టిందని ఇంటింటికీ వెళ్ళి చెప్పింది. "కాకపోతే ఏంటండీ? పదమూడేళ్ళ కుర్ర లంజ – దీనికిది ప్రేమించే వయస్సేనంటారా?

ఈ ఊరిదో, పక్కూరిదో కామినీదెయ్యం ఏవో దీన్ని ఆవేశించి – ప్రేమ ప్రేమ అని పేలుతోంది పేని గొంతుకే పెట్టుకుని. అమ్మో! ఈ దెయ్యాలు ఎంతకేనా తెగిస్తాయండీ ..." అంటూ. ఈ ప్రచారాన్ని మాతృ భక్తి వలన నమ్మేసి హై. సుం నాం. కూడా చెంద్రరావు స్కూల్లో కవి పించినప్పుడు "నన్నింక మరిచిపో చెంద్రదా. నాది పరాధీనపు బ్రతుకు. నేను దెయ్యానికి అంకితం అయిపోయిన అభాగ్యురాల్ని.... రంగు జీళ్ళు నీ కిష్టమేనా?' అంటూ మాట మళ్ళించేయడం సాగించింది.

కొన్నాళ్ళలో ముద్ద మందారంలాంటి వాళ్ళ ప్రేమ సీతాకోక చిలకై ఎగిరిపోయి మూఢనమ్మకాల చీకట్లు మిగిలిపోయాయి చుట్టూ. చెంద్రరావు మూఢ నమ్మకాల మీద యుద్ధం ప్రకటించాడు. "నా నిర్ణయానికి తిరుగు లేద"న్నాడు. అతని నిజాయితీని శంకించ లేం కదా.

చెంద్రరావుకి చిందులరావు అనీ, తొందరరావు అనీ నిక్ నేమ్స్ హైస్కూల్ రోజుల్లోనే సంక్రమించాయి. పెద్దయ్యే కొద్దీ స్థిరపడిపోయాయి. కాని నిప్పులాంటి నిజాయితీ కలవాడనే కీర్తికూడా వాడికి వుంది.

అలా ఏడేళ్ళు గడిచేక; నేను, చెంద్రరావు ఎమ్మే పూర్తిచేసి ఓ ఖరీదైన అమెరికన్ ఫరంలో పెద్ద జీతాలొచ్చే చిన్న ఉద్యోగులుగా చేరాక – ఒకనాడు సాయంత్రం.


పీతలు పరుగుపందాలు వేస్తున్నాయ్. బీచ్ నిండా జనం. అంతమందినిచూసి ఉప్పొంగి పోతున్నట్లు కెరటాల గజ్జెలు ఘల్లు మని పిస్తూ గంతులు వేస్తోంది సముద్రం.

"మూఢ నమ్మకాల మాడు పగుల కొట్టాల్సిందే" అన్నాడు చెంద్రరావు సముద్రపుటిసుకను తూర్పారపడుతూ. మూఢ— మాడు. అలంకారం ఎంత బాగా కుదిరింది! చెంద్రరావు అనుకోకుండా ఆశువుగా ఓ మినీ కవిత-అందులోనూ అలాంటిలాంటిది కాదు, ఛాందసులందర్నీ అదుకొట్టేది— ఎంత సులువుగా రచించాడు! తెలుగు దేశంలో ఊరూరా పిడకలు ఉన్నాలేక పోయినా ప్రతీ గోడమీదా ఎర్రరంగుతో రాయవలసిన వాక్యం అది.

"ఎగ్జాక్ట్లీ!" అన్నాను బిగ్గరగా. "ఈ రోజు పున్నమి కావటాన చాలా మందిలో మూఢ నమ్మకాలు ప్రకోపిస్తాయికూడాను" అని వాడికో సిగరెట్ అందించి, రెండూ వెలిగించాను. ఇద్దరం ఆత్రుతగా పొగ త్రాగుతూ కొన్నిక్షణాలు నిశ్శబ్దంగా గడిపాం.

"నన్ను మెచ్చుకుని వూరుకుంటే చాల దోయ్. నమ్మినది ఆచరణలో పెట్టాలి. ఈ విషయం మీ సిస్టర్‌తో చర్చించావా? ఆమె యేమన్నారు?" అన్నాడు చెంద్రరావు నా భుజం గుద్దుతూ. వాడు నా భుజాన్ని కుదపడం వాడి కార్యశీలతకు నిదర్శనంకావచ్చు. కాని నేను అంత ఫాస్ట్ ఏక్షన్‌కు అలవాటు పడలేదింకా. అంచేత ఇబ్బందిగా మెదులుతూ "నా భుజంమీంచి చెయ్యి తియ్యి. ఆతర్వాత చెప్తాను" అన్నాను.

చందమామ హారతి పళ్ళెంలా వెలిగి పోతున్నాడు. సముద్రపు కెరటాలు ఇస్మాయిల్‌గారు చెప్పినట్లుగా వెయ్యి పిల్లలు ఎగరేస్తూ నాట్యం చేస్తున్నాయి. ఇసకలో ఇసకేస్తే రాలనట్లునిండిన జనం వెన్నెల్లో స్నానం చేస్తున్న దేవతల్లా వున్నారు. ఇవేమీ పట్టించుకునే స్థితిలో లేడు చెంద్రరావు. "ఊఁ. మీ సిస్టర్ ఏమన్నారు? ఫీజు తీసుకోకుండాఎంతచిన్నకేసైనా టేకప్‌చేయ




రాదనే నియమంటగా ఆవిడకి. మనం పోగు చేసే మెంటల్ పేషెంట్లంతా పూటకూడా తిండిలేని పేదలనీ, కేవలం సైన్సు గొప్పతనాన్ని నిలపెట్టడంకోసం మనం తలపెట్టిన ఈ పథకంలో ఆమెకూడా చేయి కలిపితే ఆమెకు పుణ్యం— ఛీఛీ. పాపం, పుణ్యం మూఢ నమ్మకాలు. అసలు దేవుడేలేడు. మతం ప్రజల మత్తుమందు— మీ సిస్టర్, మీ సిస్టర్...." అని ఆ వాక్యాన్ని ఎలా ముగించాలో తెలీక గబగబా శ్రీశ్రీ పద్ధతిలో గుప్పిటిద్వారా సిగరెట్ పొగపీల్చి అది నప్పక ఉక్కిరి బిక్కిరై దగ్గులో మునిగిపోయాడు. దగ్గుతూనే మధ్యమధ్య నా వీపు తడుతూ "పర్లేదు", "భయపడకు," "భవిష్యత్తు మనదే" అంటూ నాకు ధైర్యం చెప్పాడు. ఈ గోల వింటూ బీచ్‌లో కూర్చున్న ఓ డజన్‌మంది ఆశ్చర్యంగా మా వైపు చూడసాగారు.

వాళ్ళు మమ్మల్నేచూస్తూ వుండిపోడంతో యిబ్బందిగా తోచి, లేచి నిలబడి, వీలైనంత హుందాగా నడుస్తూ బీచ్‌లోంచి బయట పడ్డాం మేం. "దిష్టి తగలడం" లాంటి మూఢ నమ్మకాలు నాకూ, చెంద్రరావుకీ కొంచెంకూడా లేవని అందరికీ తెలుసు. అయినా నలుగురి దృష్టి మనమీద పడితే అదోలా, జ్వరం వచ్చినట్లు వుంటుంది. బస్ స్టాప్ చేరాకగాని స్థిమితం కలగలేదు.

వారం రోజుల క్రితం మూఢ నమ్మకాల మీద క్రియాత్మకమైన ఒక దాడి - త. సా. పో; అంటే తక్షణ సాయుధ పోరాటం లాంటిది - ప్లాన్ చేశాం నేనూ, చెంద్రరావూ. అందులో సైకియాట్రీది కీలకమైన పాత్ర. చిన్నక్క- డాక్టర్ అరుణ చాలా పేరున్న సైకియాట్రిస్ట్. ఆమె సాయంకావాలి మా ప్లాన్ ఆచరణలోకి రావాలంటే.

భారతదేశంలో అర్జెంటుగా పిచ్చాసుపత్రుల్లో చికిత్స జరగాల్సిన మనుషులు కొన్ని లక్షలమంది వుండగా ఆస్పత్రుల్లో సదుపాయాలు, పడకలు, డాక్టర్లు, పేషెంట్లలో నూరోవంతుకి కూడా చాలనంత తక్కువగా వున్నారు. అంచేత డాక్టర్ అరుణ నడిపే పది పడకల నర్సింగ్‌హోంకి డిమాండ్ నిత్యం "మూడు బెడ్లు ఆరు కేసులు" అన్నట్లుగా వుంటుంది. అవుట్ పేషెంట్ల రద్దీ సరేసరి. అంచేత డాక్టర్ అరుణ వసూలు చేసే ఫీజు చాలా పున్నత స్థాయిలో వుంటాయి.

ఏం తోచక, చూడ్డానికి మంచి సినీమాలు ఏవీలేక, హస్కువేసే నేస్తాలు అందిరాక, ఒంటరితనమే ఒక బరువై అలా షికారుగా ఓసారి సైకియాట్రిస్టుని చూసి "నాకు రాత్రి పెద్ద నల్లత్రాచు కలలో కొచ్చింది డాక్టర్.. వళ్ళంతా తిమ్మిర్లు" అంటూ వచ్చే సీతాకోక చిలుకల్నించి, నూటికి నూరుపాళ్ళు పిచ్చెత్తి తమ వికారాలతో, యాతనతో, అరుపులతో చూసేవాళ్ళని కూడా పిచ్చి

వాళ్ళను చేసే గొలుసుల పిచ్చివాళ్ళ దాకా ఆడ-మగ, పేద-ధనిక అనే భేదాలు చూడకుండా అందరి దగ్గరా వందలూ వేలూ వసూలు చేస్తుంది డాక్టర్ అరుణ. 'నా పేరు అఋణ' అని వత్తి పలుకుతూ "మీరు నాకూ, నేను మీకూ ఋణపడ్డం నా కిష్టముండదు" అనే చిన్నక్కని ఎలా వొప్పించను నేను, చెంద్రరావు వేసిన ప్లాన్‌కి తోడుపడమని ? మేం తీసుకొచ్చే పల్లెటూరి పేషెంట్లు అక్క వైద్యంచేస్తే గీస్తే అదంతా కానిచ్చి, "తల్లీ నీచేతి చలవో మందుల వేడో — నా పిచ్చి ఎగిరిపోయింది. అంచేత ఇన్నాళ్ళుగా వుండే పిచ్చిబలం తగ్గిపోయి నీరసంతో ప్రాణంపోయేలా వుంది. కాస్త అన్నంపెట్టు తల్లీ" అని అడిగే రకం !

"అక్కా! అనాధలకు, దరిద్ర నారాయణులకు గడ్డిపరకంత ఉపకారం చేసినా కోటి యజ్ఞాల పుణ్యం వస్తుందిటే—" ఈ బాణీలో చెపితే అక్క మెత్తపడి మా పేషెంట్ మిత్రులకి కనీసం ఒక చెకప్ ఫ్రీగా చేసే వీలుంది. కాని పాపం, పుణ్యం, మేం ఒప్పుకోం. లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జియాలజీ........ ఏ సైన్సూ పుణ్యం, ప్రేమ, ఉపకారం లాంటి పదాలను గుర్తించదు. సైన్సు ప్రకారం చూస్తే పరోపకారం, త్యాగం, పుణ్యం వంటివి ప్రపంచంలో లేవు. అంచేత అవి మూఢ నమ్మకాలు. నాస్తిక సదస్సు ప్రారంభిస్తూ అది నిర్విఘ్నంగా జరగడానికి వినాయకపూజ చేసిన బాపతు నాస్తికులం కాం మేం!


అందుకే మా ప్లాన్ విషయం యింకా అక్కకి చెప్పలేదు నేను. చెప్పకుండా వాళ్ళను తీసుకొచ్చేసి "అక్కా బస్ ఖర్చులకి కూడా తల తాకట్టుపెట్టాల్సిన దరిద్రులు వీళ్ళు. అందుకే వీళ్ళకి బుర్రలుపాడై పిచ్చెత్తింది. ఓ చెకప్‌చేసి మందుల కంపెనీలు ఫ్రీగా ఇచ్చిన శాంపిల్స్ వీళ్ళకిచ్చేస్తే దెయ్యాలూ, భూతాలూ లేవనే జ్ఞానం వచ్చేస్తుంది. ఊరూరా నీ పేరూ సైకియాట్రీ ఘనతా మోగిపోతాయి...." అని సెంటో మెంటల్ సాబ్‌స్టఫ్‌తో ఉక్కిరిబిక్కిరి చేస్తే, సరదాకే అన్నట్లుగా వాళ్ళకేసులు టేకప్ చేస్తుంది డాక్టర్ అరుణ. కాని వాళ్ళకి కొంచెం గుణం కనిపించేసరికి ఉత్సాహం, కమిట్‌మెంటు పెరిగిపోయి ప్రెస్టిజ్ కోసమైనా వైద్యం కొనసాగిస్తుంది. ఆ విధంగా తరతరాలుగా పేరుకుపోయిన మూఢనమ్మకాలు ఏ ఊళ్ళోనూ తలదాచుకునే చోటు లేక, మాడు పగిలి చచ్చిపోతాయి. అది నిజంగా శ్మశానరవమే.

ప్రజలు! పాపం, పిచ్చిప్రజలు! వాళ్ళకి


మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేపనముతో
చికిత్సను పొందండి
- శస్త్రచికిత్స
అవసరములేదు!




చర్మ రోగం సోకిందా?



ఉపశమనం కల్గించే లిచెన్‌సా స్కిన్ ఆయింటుమెంటు నిరపాయకరంగా, శీఘ్ర నివారణ కలిగిస్తుంది.

రుజువు చేయబడిన 6 మందులుతో కూడిన నిరపాయకరమగు నాజూకైన ములాము అమోఘంగా పనిచేస్తుంది చర్మరోగాలకు, కోతలకు, పుండ్లకు....మరియు మొటిమలకు, చెమటకాయలకు పొడువుడుకాయలకు!

చర్మరోగాలు కన్పించీ కన్పించడంతోటే నిరపాయకరమైన శీఘ్ర నివారణకు లిచెన్‌సా వెంటనే ఉపయోగించండి.

7549 TG

లిచెన్‌సా స్కిన్ ఆయింటు మెంటు

దీపావళి
శుభాకాంక్షలతో!



మా అభిమాన
డిస్ట్రిబ్యూటర్లకు,
మిత్రులకు
హార్ధికాభినందనలు

"వెంకటేశ
పిక్చర్
ప్యాలెస్"

కడప-516 001
ఆంధ్ర ప్రదేశ్

జి. నాగేంద్రరెడ్డి
జనరల్ మేనేజర్

సైన్సు ఎన్ని రోగాలను కనిపెట్టిందో తెలియపర్చే చదువేదీ? అమ్నీషియా. కేటటోనియా. క్లాస్ట్రో ఫోబియా. అబ్సెసివ్ కంపల్సివ్ న్యూరోసిస్. హిస్టీరియా. మానిక్ డిప్రెసివ్ సైకోసిస్.... లాంటి సైంటిఫిక్ మానసిక వ్యాధులు కొన్ని వందలున్నాయనీ మునుపట్లా పిచ్చి. గ్రహం. గాలి. దెయ్యం. భూతం లాంటి అరడజను పేర్లతో సరిపెట్టుకుందామనుకోడం మూఢత్వమనీ వాళ్ళకెలా తెలుస్తుంది?

ఈ అజ్ఞానం వల్లనే కదా భూతవైద్యుల రొట్టె విరిగి నేతిలో పడుతోంది! ఓ ప్రక్క సైన్సు రాకెట్ వేగంతో ఆకాశాన్ని తాకుతుంటే. మరో ప్రక్క సైన్సులో నోబెల్ ప్రైజులన్నీ జమిలిగా కొల్లగొట్టేస్తున్న అమెరికాలోనే పారాసైకాలజీ అనే పేరుతో భూతవైద్యం. క్షుద్రశక్తులు గుర్తింపు పొందుతున్నాయి. అది చాలనట్టు ప్రథమ సోషలిస్టు దేశంలోకూడా అతీంద్రియ శక్తులు. మంత్రాలు తయారయ్యాయి. కృష్ణుడు. బుద్ధుడు. జీసస్ మొదలైన వాళ్ళ బొమ్మల్లో తలచుట్టూ వుండే విష్ణుచక్రం అందరికీ వుంటుందని "ఋజువు" చేసేలా ఫొటోలుతీసే కెమేరా ఒకదానిని కిర్లియన్ దంపతులు కనిపెట్టినపుడు వాళ్ళని స్టాలిన్ సైబీరియా అటుంచి జైలుకికూడా పంపలేదు! ఇదంతా మతాధిపతుల కుట్ర అని వేరే చెప్పనక్కర్లేదు కదా.

ఈ కుట్రని సిద్ధాంతాల స్థాయిలో మేధావులు ఎదుర్కొన్నా ఆచరణ ద్వారానే ప్రజలు మారతారు. భూతవైద్యులకంటే స్పీడుగా. సులువుగా (చింత బరికెల్తో కొట్టకుండా. సాంబ్రాణీ గుగ్గిలం పొగలతో ఊపిరి ఆగిపోయేలా చేయకుండా. కోళ్ళనీ. గొర్రెల్నీ చంపకుండా) సైకియాట్రిస్టులు సోకాల్డ్ దెయ్యాలను వదలగొడితే అదే లక్ష గోడలమీద రాసినంత ప్రచారానికి సమానం.

కాని అక్కకోపరేషన్ గురించి చెంద్రావుకి డౌటుంది. అందుకే ఇప్పుడు మళ్ళీ ఆ ప్రస్తావన తెచ్చాడు. నేను దడదడలాడుతున్న నా గుండెమీద ధీమాగా చెయ్యేసి "సూత్రప్రాయంగా ఒప్పుకుంది డిటెయిల్స్ ఇంకా డిస్కస్ చేయలేదు" అని చెప్పేశాను. "అయితే నేను కూడా మీ ఇంటికిరానా అరుణగారితో చర్చిద్దాం." "రా!" అన్నాను.

చిన్న బావ సుధీర్ హార్ట్ స్పెషలిస్టు. ఆస్తితో పుట్టినవాడు. అంచేత అక్క, బావ ఈ పట్నంలో ఒక ఎకరం ఆక్రమించిన పెద్ద కాంపౌండ్‌లో వాళ్ళ ఇల్లు. రెండు నర్సింగ్‌హోంలు కట్టించి రెండుచేతులా ఆర్జిస్తూ రోగుల రోగం కుదురుస్తున్నారు. పేట్రేగిపోయి ఇతరులకి ప్రాణాపాయం కలిగించగల పిచ్చాళ్ళకోసం రెండు బోనుల్లాంటి "స్పెషల్" రూంస్ కూడా కట్టించారు. కొందరు పేషంట్లకి కరవడం. రక్కడం లాంటి సరదాలుంటాయి. అలాగే ఓ పట్టాన ఇచ్చిన మందులు వేసుకోరు. అలాంటి వాళ్ళని నాలుగు తగిలించి దారిలోకి తెచ్చేందుకు ఒక స్పెషల్ వార్డ్‌బోయ్. మాజీ పోలీసు రత్తయ్య ఉన్నాడు. నర్సులు. బోయిస్. వాచ్‌మెన్. కుక్ లాంటి మిగతా స్టాఫ్ సరేసరి.

రత్తయ్య భార్య రత్తమ్మ ట్రెయిన్డ్ నర్స్: మామూలు నర్సు కాదు. బోర్న్ నర్స్. మందులు. వ్యాధులు ఆమెకు తల్చుకుంటేనే నిషాయేమో వాటి పేర్లు లేకుండా సినిమా కథ కూడా చెప్పదు. "ఈ సినిమాకి డైరెక్టరు కూడా వున్నాట్ట. టైటిల్స్ చూస్తే తెలిసిపోతుంది అలాగని. గేస్ట్రిక్ అల్సర్‌లాగే వాడు మన్ని యెప్పుడు యిరిటేట్ చేస్తాడో ముందు తెలీదు. హీరోకి మానిక్ డిప్రెషన్. హీరోయిన్‌కి క్లాస్ట్రో ఫోబియా; అంచేత యెప్పుడూ మైదానాల్లో పరుగెడుతూ వుంటుంది. మ్యూజిక్ డైరెక్టర్ క్లెప్టో మానియాల్ కం శాడిస్టు కనుక ట్యూన్‌లన్నీ కాపీవే. అతను చేసిందల్లా నౌషాద్ ట్యూన్స్‌కి నయ్యార్ సింప్టమ్స్ తగిలించడమే. ఏడుపు పాటని భాంగ్రా డ్యాన్స్ పాటలా పాడించడం....ఈ చెత్త సినిమా శతదినోత్సవం చేసికుంటోంది. అదో ఊహించని సైడ్ ఎఫెక్ట్ లెండి"........ అలా మెడికల్ జార్గన్‌తో కవిత్వం చెప్పేస్తుంది.

మేం గేటు దాటి అక్కయ్య ఇంటి తోటలోకి వెళ్ళేసరికి వార్డ్‌లోని క్లాక్ ఏడు కొడుతోంది. పేషెంట్లూ వాళ్ళతో వచ్చిన వాళ్ళూ భోజనాలు మొదలెట్టే వేళ. ఓ చెట్టు కింద చీకట్లో వెన్నెలతో చేసిన బొమ్మల్లా రత్తమ్మ. మరో నర్సు నిలుచుని ఏమో ముచ్చటిస్తున్నారు. నన్ను. చెంద్రావుని చూసి పరాచికమాడింది రత్తమ్మ. 'దయాబెటీసూ (అంటే నేను) బీ.పీ. (అంటే చెంద్రావు) అప్పుడే వచ్చేశారే ఎబార్షన్‌లా! ఇంకా తొమ్మిది కాలేదుగా!'

రత్తమ్మ ఉషారు మాటలు విన్నాక నాకో ఐడియా ఫ్లాష్ అయింది. ఇది అక్కయ్యకి తలనొప్పి సైతం. అంచేత రత్తమ్మతో ముందు చెప్పి సలహా అడిగితే?

అంతా టూకీగా చెప్పేశాను: దెయ్యాలు. భూతాలు అసలు లేకపోడం. అయినా మతాధికారుల కుట్ర ఫలితంగా జనం వాటిని

నమ్మి భూతవైద్యుల కబంధ హస్తాల్లో చిక్కడం — మా క్లాస్‌మేట్ (5వ ఫారం వరకు) విష్ణుమూర్తి చదువు మానేసి కార్మిక నాయకుడు కావడం. వాడు మా అభిప్రాయాలతో ఏకీభవించడం. వాడికి ఈ ఊళ్ళోనూ, చుట్టుపక్కల గ్రామాల్లోనూ కార్మికుల్లో, వాళ్ళ బంధువుల్లో వుండే పలుకుబడి. పదరు కార్మికులలో వాళ్ళ బంధువుల్లో దెయ్యాలకి వుండే పలుకుబడి. పూనకాలూ దెయ్యాలూ పట్టిన వాళ్ళని అందర్నీ పోగు చేసేస్తానని విష్ణుమూర్తి మాకు పదిరోజుల క్రితం వాగ్దానం చేయడం నేను చెప్తుంటే, నాకు శ్రమ తగ్గించే సదుద్దేశంతో మధ్య మధ్య కోవూర్ జీవిత చరిత్ర (సంక్షిప్తం), కార్మికవర్గ ఐక్యత ఆవశ్యకత, అంతర్జాతీయ విప్లవ గీతం (రెండు చరణాలు) వినిపించాడు చెంద్రావు రత్తమ్మ ఎనిమిదేళ్ళుగా - అంటే మొదట్నుంచీ – ఈ నర్సింగ్‌హోంలో పిచ్చాళ్ళతో వ్యవహరిస్తున్న మనిషి ! అంచేత మా మాటల్ని రెండు గంటలు విన్నా చెక్కు చెదరలేదు. పైగా అంతావిని "స్క్రిప్టే బానే వుంది కాని, ఇలాంటి పిచ్చి పిచ్చర్‌ని ఎవరు ఫైనాన్స్ చేస్తారు? డబ్బులేని కేసుని గ్లోవ్స్‌తో కూడా ముట్టుకోదే మీ అక్క" అంది తల అందంగా ఓ ప్రక్కకి వంచి.

మేం తల తాకట్టు పెట్టేనా ఈ సూటి ప్రశ్నకి సరైన జవాబు సంపాదించాలి. లేపోతే కథ కంచికే! మా ప్లానంతా గంగలో కలుస్తుంది.... రెండు నిమిషాలయ్యేసరికి సైకియాట్రీ వార్డ్‌లో ఏదో పెద్ద గొడవ మొదలైంది. ఒక గంభీరమైన పురుష స్వరం (మైకుని మింగేసి వున్నది) అర మైలు వ్యాసార్థంలో అందరికీ వినపడేలా "ఇంగ్లీషు వాళ్ళకి మంత్రాలే నోటికి రావు. తాయెత్తు లేం ఇస్తారు ? ఈ ఇంగ్లీషు తాయెత్తులు నేను చచ్చినా కట్టుకోను"...."ఏమిటి పీటిని కట్టుకోరా ? మాత్రలు మింగినట్టు మింగుతారా? నేను మింగను....డాక్టరమ్మకి రిపోర్టు చేస్తావా! చేసుకో ! ఆవిడ స్వయానా నా మేనకోడలు. పుట్టితినే రోజుల్నించి ఎత్తుకుని పెంచినవాణ్ణి....నన్నేంచేస్తుంది కేప్సూల్స్, కీప్‌పూల్స్ అంటూ ఇదా వీళ్ళ వైద్యం ! ఈ మాత్రం నేర్చుకోడానికా ఇంగ్లాండు, జెనీవా, అమెరికా అంటూ దేశాలుతిరగడం...."ఆ తరువాత బాంబింగ్ జరుగుతున్నప్పటి వింత శబ్దాలు వినవచ్చాయి.

రత్తమ్మ శ్రద్ధగా విని "మీ మావయ్యా" అంది.



బోపూరి రమాదేవి, తిమ్మసముద్రం

మావయ్య నిరాకార్ తెలుగులో ఏకైక న్యూవేవ్ ఫిలిం డైరెక్టరు. అతను చేపట్టిన పిక్చర్ గేరంటీగా ఫ్లాప్‌కాని, సూపర్ ఫ్లాప్ కాని అవుతుంది. కారణం అతని న్యూవేవ్ సిద్ధాంతాలే. అతను అడపా తడపా "షిజోఫ్రెనియా"కి ట్రీట్‌మెంట్ పొందడం మొదలెట్టి పదేళ్ళయింది. బాగా వుధృతమైనప్పుడు ఆస్పత్రిలో చేరతాడు; ఓ మోస్తరుగా వున్నప్పుడు సినీమాలు తీస్తాడు; బాగా నిమ్మళించినప్పుడు పిల్లా జెల్లాతో యిట్లో నేగడుపుతాడు. అక్క సైకియాట్రిస్ట్‌గా నిలదొక్కుకున్నాక మావయ్యకి ఏటా రెండు సార్లు యిటువచ్చి కొన్నివారాలు గడిపి వెళ్ళడం రొటీన్ అయిపోయింది. అక్కకి అతనిచ్చే ఫీజ్ పదివేలకి తగ్గదు ఏ విజిట్‌లోనూ....

రత్తయ్య, మరో ఇద్దరు బలశాలులూ మావయ్యని సగం ఈడుస్తూ, సగం మోస్తూ స్పెషల్‌రూం (బోను)కి చేర్చి, అందులో పెట్టి తాళం వేసేశారు. నేను చూడ్డానికి వెళ్ళాను. అతని నుదుటి మీద చర్మం చిట్లి రక్తం చారలు కట్టింది. ఏమిటిది అన్నట్లు రత్తయ్య వేపు చూశాను. "తప్పు లేదు బాబి బాబూ. డాక్టరమ్మ ఈనకి పూటకి మూడేసి చొప్పున ఏయాలని కేప్‌శూల్స్ యిచ్చారు. అవి దొంగతాయెత్తులనీ, ఇంగ్లీషోళ్ళకి భూతవైద్యం రాదనీ నామీద ఎగిరి దొక్కలో తన్నాడు మీ మామ" అని గొంతు తగ్గించి "ఈన మామయ్య కాదు. మీ అక్కమ్మ ప్రాణానికి శనియ్య. ఇది రోగమూ కాదు, అలాగని మామూలు దెయ్యమూ కాదు. ఏదో పిశాచం. బాబూ నా మాటిను. నేను చదువుకున్నోణ్ణి కాను. నిజమే. డాక్టరమ్మ ఫారిన్ కూడా యెళ్ళొచ్చిందీ చదువులకి. అదీ నిజమే. కాని ఏం లాబం? మీ మావకి రోగం పదేళ్ళనించీ, మొదాట ఎలా వుందో సరిగ్గా అలాగే వుంది కదా. దెయ్యాలు ఇంగ్లీషు చదువుల్ని కేర్ చేయవు. బాబూ, నువ్వు చెప్పు డాక్టరమ్మకి. నే జెప్పానని చెప్పకు మాత్రం! శివాలయం వెనకాల హుసేన్ సాయెబున్నాడు మంత్రించి తాళ్ళిస్తాడు. ఒక్కటి తెచ్చి మీ మావకి కట్టించు..రెండ్రోజుల్లో పిశాచం టారెత్తి రస్సా టూరెళిపోతుంది – మళ్ళీ రాదీ ప్రాంతాలకి.... హుసేన్ కాళికాదేవి మంత్రం చేస్తాడు. అందుకే మొహంలో ఆ బ్రెమ్మ తేజొస్సు...." అని చెప్తుంటే, చెంద్రావు పటాపటపటామని పళ్ళుకొరికి నాలుగు ఊడిపోతే వాటిని ఉమ్మేశాడు. భూతవైద్యంలాంటి మూఢ నమ్మకాలంటే అంత కోపం వాడికి. సైన్సంటే వాడికెంత ప్రగాఢ విశ్వాసమో!

మావయ్య నన్ను ఆప్యాయంగా పిలిచి దగ్గరకు వెళ్ళాక కటకటాల మధ్యనుంచి చేతులు చాపి నా పీక పట్టుకున్నాడు. రత్తయ్య, చెంద్రావు అడ్డుపడకపోతే — ఈ విషాదగాథ వినే బాధ మీకు తప్పేది.

భూతవైద్యానికి విరుగుడు సైకియాట్రీయే. ఆ వుద్దేశంతో మేం వేసిన ప్లాన్ గురించి అక్కకి చెప్పడమే కుదురడం లేదు. రత్తమ్మకి చెప్పాం కదా! ఈ రోజుకి శ్రమ చాలు అని భోజనానికి పోయాం నేనూ, చెంద్రావూ. మేమిద్దరం ఇక్కడే అక్కకి పేయింగ్ గెస్టులుగా వుంటున్నాం. నెలకి ఐదు వందలు, కరెంట్ ఛార్జీలతో కలిపి.

* * *

విష్ణుమూర్తి ఫోన్ మీద దొరకలేదు ఎన్నిసార్లు ట్రై చేసినా. ఊళ్ళో లేడన్నారు. అంటే పేషెంట్లని పోగుచేస్తున్నాడని అర్థం! ఎంత మంది వస్తారో.

* * *

ఆదివారం అందరికీ సెలవు. మధ్యాహ్నం భోజనాలు చేసి మేడ మీద బాల్కనీలో కూర్చున్నాం. అక్క నుదుటికి అమృతాంజనం రాసి రుద్దుకుంటుంటే బావ (హార్ట్

దీపావళి శుభాకాంక్షలు!

"ప్యాక్-వెల్ ప్రొడక్ట్స్"

లామినేటర్ గన్నిబ్యాగ్స్, పోలిథైన్ బ్యాగ్స్, ఇతర వాటర్‌ప్రూఫ్ వస్తువులు ఉత్పత్తి చేయబడు చున్నవి

మేనేజింగ్ పార్ట్‌నర్
యస్. రామమునిరెడ్డి

గ్రామ్స్ : "వెల్ విషర్"
నివాసం ఫోన్ : 2120

ఫ్యాక్టరీ
ఇండస్ట్రియల్ ఎస్టేట్
కడప - 516 004
(ఆం. ప్ర)

కార్యాలయం
3/82 ఏ, స్టేషన్‌రోడ్
కడప - 516 001
(ఆం. ప్ర.)

స్పెషలిస్టు) జాలిగా "ప్రతీ రోగానికీ మందుంది — ప్రతీ మందుకీ సైడ్ ఎఫెక్ట్ వుంది — కనుక దబ్బు సగం రోగాల్ని కుదిర్చి అంతే సంఖ్యలో క్రొత్త రోగాల్ని ప్రసాదిస్తుంది. అదే "యూనిఫైడ్ సైడ్ ఎఫెక్ట్ థియరీ" — ఏమంటావ్ మైడియర్ బ్రదరిల్లా" అన్నాడు నాతో.

"మీరు హార్టు స్పెషలిస్ట్ కనుక హృదయం కరిగిపోతూ వుంటుంది. అక్క హెడ్ స్పెషలిస్ట్ కనుక తరచు తలనొప్పి వచ్చి తీరాలి. రైట్" అన్నాను.

"గుడ్ బోయ్. ఈ సిగ్రెట్ ప్రైజ్‌గా ఇస్తున్నాను. ఏకాగ్రతతో "పొగత్రాగుట హానికరము" అని జపం చేస్తూ మరీ కాల్చు. అప్పుడు ఏ దోషమూ నీ కంటదు. ఎవరు కాదన్నా మంత్రజపంలో పవరుందోయ్"

బావ ఇలా అనగానే తీవ్రధ్వనితో నిరసన మొదలెట్టాడు చెంద్రరావు. "డాక్టర్‌గారూ మీరే మంత్రాల్లూ చిత్రాలూ అంటూ...." కాని అంతటితో ఆగిపోవాల్సి వచ్చింది. ఎందుకంటే వీధిలో రెండుబస్సులొచ్చి మా గేటుముందు ఆగాయి. విష్ణుమూర్తి, అతని సహచరులు ఇద్దరు టకటకా దిగివచ్చి గేటు తోసుకుని రాబోతే వాచ్‌మన్ పరుగెత్తివచ్చి అటకాయించాడు. విష్ణుమూర్తి చేతులు విసురుగా ఆడిస్తూ బిగ్గరగా "నేనెవర్ననుకుంటున్నావ్?.... యూనియన్ల సెక్రటీని. ఆలిండియా....లో మెంబర్ని! మర్యాదగా గేటు తియ్ లేకపోతే...." అని మొదలెట్టాడు. చెంద్రరావు అది చూసి ఉత్సాహంగా "అరుణగారూ వాళ్ళంతా మీ పేషెంట్లండీ. ఇన్నాళ్ళూ అజ్ఞానంలో, సూపర్‌స్టిషన్ల గ్రిప్‌లో, అంధకారంలో పూనకాలు, గాలి, దెయ్యాలు, భూతాలూ అంటూ మోసగించే స్వార్థపరమత శక్తుల కబంధ హస్తాల్లో...." అని వివరించ సాగాడు. బావ హేళనగా అక్కతో "నీ పేషెంట్లని కొందర్ని నాకు లోన్ యియ్యవా డార్లింగ్ న్యూరోసిస్‌ని కార్కియాక్ న్యూరోసిస్ అనీ, సైకోసిస్‌ని ఆర్టెరియల్ సైకోసిస్ అనీ— నీ యిష్టం ఏ పేరు పెడితే ఎవరు కాదన్నారు? ఆంధ్రాలో వున్నది పదిమంది సైకియాట్రిస్టులే కదా...." అన్నాడు.

అక్క మమ్మల్ని ముగ్గుర్నీ మూడు మగ పులుగుల్ని దొంగలరాణి పూలన్‌దేవి చూసినట్లు చూస్తూ "నేను.... నేను నిద్రపోవాలి. ఆ రోగులందరూ నాకోసం వచ్చారేమో. కొందర్ని నీకిమ్మన్నావు. అందర్నీ నీ కిచ్చేస్తున్నాము రామూ" అని భర్తతో చెప్పి తన బెడ్‌రూమ్‌లోకి వెళ్ళిపోయింది. "అహా ఈమె యౌదార్యమేమన వచ్చును. నారీ రత్నమా ఒక్కొక్క రోగి నీ దర్శనము కొరకై తడవకు (పెర్ విజిట్) ముప్పది రూప్యముల ముడుపు చెల్లించునటగా. నేనా పవిత్ర సంప్రదాయమునే కొనసాగింతును" అని అక్క తలుపేసుకున్నాక "ఏమిటీ గొడవ గురో అది వారం పూటా! మీ ఇద్దరూ నవయువకులు. భవిష్యత్తు మీది. మీరే ఆ రోగులని ట్రీట్ చెయ్యండి. నేను నా గదిలో కూర్చుని వుడ్ హౌస్ చదువుకుంటాను.... గార్డినాల్ మాత్రలు, హాఫ్ గ్రెయిన్. పిచ్చాళ్ళందరికీ ఇవ్వండి. పిచ్చిలేనివాళ్ళకి వన్ గ్రెయిన్ మాత్రలు ఇవ్వండి. బస్‌డ్రైవర్లకి గ్లూకోజ్ పేకెట్లు ఇవ్వండి. పాపం ఎండలో డ్రైవ్ చేసుకుపోవాలి. గార్డినాల్ చాలకపోతే పోలీసుల్ని పిలవండి. ఇన్‌స్పెక్టర్.... రావు నా పేషెంట్. ఇన్‌స్పెక్టర్..స్వామి అరుణ పేషెంటు.... హాయ్" అని ఆవులిస్తూ వెళ్ళిపోయాడు బావ. చెంద్రరావూ, నేనూ ఒకరి మాడిన మొహాన్ని మరొకరు చూస్తూ ఎంతసేపో లేం.

పరిస్థితి క్షణాల్లో క్లైమాక్స్ చేరుకుంది. విష్ణుమూర్తి మమ్మల్ని చూస్తూ మా అసలు పేర్లకి ఇంకేవో విశేషణాలూ, బిరుదులూ ("పెజెలె జేసె"లో వున్నాయవి. అచ్చు వేయడానికి యెవరూ వొప్పుకోరు) తగిలించి పిలిచాడు క్రిందికి రమ్మని. మా బుర్రలు పనిచేయడం మానేశాయి (అక్క పేషెంట్ల సింప్టమ్) హృదయాలు డబల్ స్పీడందుకున్నాయి (బావ పేషెంట్ల సింప్టం). బాల్కనీ మీదుండి వాడిక్కనపడితే విష్ణుమూర్తి ఊరుకునేలా లేదు. అంచేత మేం క్రిందికి దిగక తప్పలేదు.

కళ్ళుబైర్లుగమ్మి అంతా చీకటిగా వుంది. బేనిస్టర్ పట్టుకుని మెట్లు దిగుతుంటే మా ఇద్దరి నెత్తిమీదా చెరో చరుపూ పడింది. మాడు పగిలింది. భలే మోగాయిరా మీ బుర్రలు. లోపల అంతా ఖాళీయేమో అచ్చం ఢోలక్‌లాగే చప్పుడయింది" అని మెచ్చుకుంటూ మమ్మల్ని స్పీడుగా మెట్లు దిగేలా లాగేశాడు మామయ్య. మేం కిందికి దిగాక కుర్చీల్లో కూర్చోపెట్టి మొహాన చన్నీళ్ళుకొట్టి "ఈ మిట్ట మధ్యాహ్నం పేద నీళ్ళు యెక్కడ దొరుకుతాయి? అంచేత ఈ ఫ్రిజ్ నీళ్ళనే పేణ్నీళ్ళుగా భావించి ఆనందించండి వత్సలూ." అని నవ్వి, మాచేత రెండేసి కప్పుల బ్లాక్ కాఫీ త్రాగించి మాకు సేద తీర్చాడు.

ముగ్గురం సిగరెట్లు కాలుస్తూ కాస్త రిలాక్సయ్యాక నేనే అడిగాను : "బోను లోంచి ఎలా వచ్చేశావు మావయ్యా??"

"అదంతా ఫ్లాష్‌బ్యాక్‌లో తరవాత చూస్తావులే. తక్షణ కర్తవ్యంగా ఆ పిచ్చి ఎద్దు

అంటే మ్యాడ్ బుల్ (విష్ణుమూర్తి!)ని ముందు సీటుపై చేసి తిరుగు టపాలో ఇంటికి తోలెయ్యాల.... అఁ ఏమిటా హోరు? ఏమిటా దుర్వాసన?" అన్నాడు ముక్కు చిట్లించి. హోరు నిజమే. విష్ణుమూర్తి తెచ్చిన ఏభై ఆరుగురు మానసిక రోగులూ వాళ్ళతో వచ్చిన నూటముగ్గురు సంరక్షకులూ బస్ దిగారు. ఆ గోలన్న మాట!

"వాసనేమీ వేయడంలేదే?"అన్నాంమేం.

"ఈ సినిమా ఎలా వుంది?— అని ఒక రడుగుతారు. కంపు—అంటాడు సగం దాకా చూసి పారిపోయినవాడు. నా సినిమా లన్నింటికీ కంపు సర్టిఫికేటే. పేరుకి యు. అనే వాడు కాని.... ఒరే అబ్బీ, మానసిక వ్యాధిని మించిన కంపు ఏముందిరా! అది ముక్కుకి తెలీదు. డైరెక్టుగా దీనికే."అని తన హృదయాన్ని చూపాడు మావయ్య. అతని గొంతు బొంగురుపోయింది. "పిచ్చి అనువర్తిని మించిన నరకం లేదురా. అక్కడ అందర్లోకీ యాతనపడేది ఎవరో తెలుసా?"

రోగాలపేర్లు మనస్సులో తడమసాగాను. మామయ్య కొన్ని క్షణాలు ఆగి "నువ్వేం చెప్పినా తప్పే. అక్కడ నూటికి నూటయాభై పాళ్ళు యాతనపడేది డాక్టర్లూ, నర్సులూ వాళ్ళూను. పిచ్చాళ్ళకి ఓ విధంగా సుఖమే" అన్నాడు. ఏడుపుకి ఒక్కమెట్టు పైన ఆగి,

"అన్ని భోగభాగ్యాలతో వెలిగిపోయే అమెరికాలోనే మెంటల్ పేషెంట్లు అరవై లక్షలున్నార్ట. అంతకు మూడురెట్ల జనాభా, ముప్పైరెట్ల దారిద్ర్యంవున్న ఇండియాలో రెండుకోట్లైనా వుండరా? వీళ్ళందరినీ ట్రీట్ చేయాలంటే యెందరు డాక్టర్లు సైకియాట్రీ స్పెషలైజ్ చెయ్యాలి? ఎందరు చేయాలి, ఎందరుచేశారు? ఇవేమీ మీకు అక్కర్లేదు. మీరు అక్షరాలే కాదు-అంకెలుకూడా రాని వెధవలు...."ఒకొక్క వాక్యంతో మరింత బిగ్గర అవుతూ కంచు నగారాలా మ్రోగింది మావయ్య న్యూవేవ్ డైరెక్టర్ నిరాకార్—కంఠం. అది కోపమా, నటనా? లేక షిజోఫ్రెనియా ప్రకోపమా?

నేనూ, చెంద్రరావూ ఉడతల్లా కుర్చీల్లోంచి దూకి తోటలోకి పరుగెత్తాం. "పట్టుకోండి. వదలకండి" అంటూ మావయ్య. అతని పిలుపు నందుకుని రత్తయ్య, రత్తమ్మ, యేసురాం, మూర్తి, రాజూ మావైపు పరుగెత్తసాగారు. మేం ప్రాణభయంతో ఇంత క్రితం మావయ్య ఉండే బోనులో దూరి తలుపేసుకున్నాం. అది బయటనే కాని లోపల గడియా, గొళ్ళెం లేని తలుపు. అలా తలుపుపట్టుక్కూర్చున్నాం.

## వ్యవస్థ

ఈ పులి తన సహజ లక్షణంతో
మనుషుల్ని చంపితే
అది మామూలు మరణం.
మనుషుల రక్షణ కోసం
అవసరం కోసం ఈ పులిని
చంపడాన్కి పూనుకుంటే
దారుణం అంటారేమిటి!

—వంగపండు అశోక్‌కుమార్

మావయ్య, రత్తమ్మ ఏవో గుసగుసలాడారు. రత్తమ్మ వార్డులోకెళ్ళి రెండు సిరెంజిలతో వచ్చింది. రత్తయ్య నాయకత్వాన వాళ్ళు మా బోనులో దూరి మా పాంట్లు ఊడదీసి మమ్మల్ని కదలకుండా పట్టుకొన్నారు. రత్తమ్మ మా బటక్స్‌మీద పెరాల్ డిహైడ్ (డీప్ ఇంట్రామస్కులర్) ఇంజెక్షన్ యిచ్చింది. దాంతో మేం వాళ్ళుతెలిని నిద్రలోకిపోయాం. అది షిజోఫ్రెనియా పేషెంట్లకి బాగా ముదిరితే యిచ్చే మందుట.

* * *

బసవరాజు, చెంద్రరావు, అలా యోగనిద్రలోకి పోయాక విష్ణుమూర్తి, అతని బృందం అల్లరి పెంచేశారు. ఏభై ఆరుగురు మెంటల్ పేషెంట్లూ కొన్ని ఏళ్ళ ప్రాక్టీసుతో బాగా అలవాటైన పూనకాలు మళ్ళీ ప్రదర్శించారు; కొందరు సర్వస్వం కోల్పోయినట్లు శోకాలు మొదలెట్టారు; మరి కొందరు ఉత్సాహవంతులు ఒకర్నొకరు తన్నుకుంటూ రోడ్డుమీంచి రాళ్ళు ఏరి తెచ్చుకుని డాక్టరు ఇంటి మీదకి విసురుతూ వాన్ను కూడా చేశారు. పేషెంట్ల చుట్టాలు స్నేహితులు అది చూసి కంగారుతో డాక్టర్లని తిట్ట సాగారు.

నిరాకార్‌కి ఇలాంటి ఘట్టాలు కొత్త కాదు. అతను ప్రతి సినిమా ఎక్కువ ఔట్‌డోర్‌లోనే షూట్ చేశాడు. జనానికి సినిమా అనే నిషా వస్తువు ఎలాంటి ఉద్రేకం కలిగిస్తుందో చూసిన వాడికి,దాన్ని అదుపు చేసిన వాడికి పట్టుమని రెండు పందలు కూడా లేని వీళ్ళ అల్లరి సెట్‌మీద కురిసిన వర్షంలా అసలు ఆననే లేదు.

తన మిత్రులిద్దరినీ బోనులో బంధించి ఇంజెక్షన్లు ఇవ్వడం చూసిన విష్ణుమూర్తి రత్తమ్మని సంగతేమిటని అడిగాడు. "రోజూ ఇవ్వాల్సిందే. చాలా డేంజరస్ పిచ్చోళ్ళు వాళ్ళిద్దరూ. ఒకడు డాక్టరమ్మ తమ్ముడే. అయినా పిచ్చెత్తింది"అందామె.

"ఎన్నాళ్ళనించి" ఆందోళనగా అడిగాడు విష్ణుమూర్తి.

"ఎన్నాళ్ళో కాలేదు. మహా అయితే మూడేళ్ళు. నేను "శవ సంస్కారం"కి తెలుగు వెర్షన్ షూట్ చేస్తున్న రోజులవి....అఁ. మూడేళ్ళకి జస్ట్ నెల తక్కువ" అన్నాడు నిరాకార్. అతను డైరెక్టర్ నిరాకార్ అని తెలిసి ఆనందంతో సర్వం మరిచిపోయిన విష్ణుమూర్తి అతనికి ప్రాణమిత్రుడై పోయాడు.

నిరాకార్ తన తరువాతి చిత్రంలో విష్ణుమూర్తికి ముప్పై కాల్‌షీట్ల వేషం ప్రామిస్ చేశాడు. "అంతకంటె ఎక్కువ ఇచ్చినా నేను చేయలేను సార్. నేను కమిటెడ్ టు లేబర్ వెల్‌ఫేర్. నేను లేందే ఒక్క సమ్మె కూడా జరగదు ఈ ఊళ్ళో. సమ్మెలు లేందే దేశం ఎలా బాగుపడుతుంది సార్...."

అందరికీ గార్డినాల్ యిచ్చి గార్డెన్ అంతా ఓ రౌండు తిప్పి బస్సెక్కించేసరికి సాయంత్రం అపన్నర అయింది. చంద్రుడు చెట్లలోంచి తొంగి చూస్తుంటే ఆ నీడలో బోను ఊచల్ని పట్టుకుని నిలుచున్న చెంద్రరావు దగ్గరకు నెమ్మదిగా నడిచింది హైమవతీ సుందర నాంచారమ్మ. విష్ణుమూర్తితో వచ్చిన పేషెంట్లలో ఆమె కూడా వుంది. కాని ఆమెతో నిత్యం వుంటూ వచ్చిన దెయ్యం ఊళ్ళోనే వుండిపోయింది.

చెంద్రరావు హై. సుం. నాం.ని నమ్మలేనట్లు చూస్తూ "నువ్వు నువ్వేనా, ఇంకెవరేనా అమ్మాయివా" అనడిగాడు. టిపికల్ కన్‌ఫ్యూజన్!

"నేనే. నాతో దెయ్యం రాలేదు. అడవి రాముడు మళ్ళీ వచ్చిందట. చూశావా చెంద్రదా?" అంది హై. సు. నాం.

ఇద్దరూ కలిసి "ఆరేసుకోబోయి...." అనే వేటూరివారి గీతాన్ని ఆలాపించారు.

"ప్రేమకి సైడ్ ఎఫెక్ట్ సామాజిక స్పృహా? లేక సామాజిక స్పృహకి సైడ్ ఎఫెక్ట్ ప్రేమ సాఫల్యమా" అని తర్కిస్తూ నన్ను, నా ఉనికిని అసలు గుర్తించే స్థితిలో లేని ఆ జంటని అక్కడే వదిలేసి నెమ్మదిగా బోనులోంచి బయటపడ్డాను.

(అంకితం: మిత్రుడు కె. రామమోహనరాయ్‌కి)